Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

# పత్రికాప్రకటన

## ప్రతి సంస్థలో మానవ వనరుల విభాగంది కీలక పాత్ర

విశాఖపట్నం,మార్చి 26: ప్రతి సంస్థ ప్రగతిలో మానవ వనరుల విభాగం పాత్ర కీలకమైనదని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ అన్నారు. ఏపీఈపీడీసీఎల్ శిక్షణా విభాగం మానవ వనరులు నిర్వహణ అనే అంశంపై గత నాలుగు రోజులుగా కార్పొరేట్ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి సంస్థ విజయంలోను మానవ వనరులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మానవ వనరుల సంక్షేమం తదితర విషయాలను నిర్వహించే మానవ వనరుల విభాగం సంస్థకు వెన్నుముఖలాంటిదని అన్నారు. పనిచేసే ఉద్యోగులను ప్రోత్సహించడంలో పనిచేయని వారిపట్ల కఠినంగా వ్యవహించడంలో నిభందనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. మానవ వనరుల విభాగం ప్రతి విషయాన్ని పద్దతి ప్రకారం సంస్థ నియామాను సారం వ్యవహరించాలని అలాంటప్పుడు ఎవరికి అన్యాయం జరగదని అన్నారు. తప్పుచేసిన ఉద్యోగిని శిక్షించడం ఎంత అవసరమో తప్పుచేయని వారికి అనవసరంగా శిక్షపడకుండా చూడడం అంతే అవసరమని అన్నారు. సంస్థ నిర్వహణకు ఎన్నో నియమనిభందనలు ఉన్నాయని వాటిపై ఉద్యోగులు అవగాహన పెంచుకుని పనిచేస్తే భవిష్యత్తులో అనవసర సమస్యలు ఉత్పన్నంకావని ఆయన అన్నారు. అధునికంగా మారుతున్న నియమ నిభందనలను ప్రతి ఒక్కరునేర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ రెగ్యులేటరీ ఎఫైర్స్ వై.నారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. శిక్షణలో నేర్చుకున్న వాటిని అమలుచేయడానికి నిరంతరం కృషిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న మానవ వనరుల విభాగం సీజీఎం హెచ్ఆర్డి ఏ.వి.సూర్యణారాయణ మాట్లాడుతూ సంస్థ కోసం అందరు పనిచేస్తే వారి అందరికోసం మానవ వనరుల విభాగం పనిచేయాలని అన్నారు. మానవ వనరుల విభాగం ఉద్యోగులకు సంక్షేమం తదితర విషయాలను సక్రమంగా అమలుచేస్తే ఉద్యోగులు సంస్థ ప్రగతికి అవిశ్రాంతంగా పనిచేస్తారని అన్నారు. శిక్షణా కార్యక్రమం నిర్వహించడానికి ఏపీ ట్రాన్స్కో నుంచి విచ్చేసిన జాయింట్ సెక్రటరీ కె. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ వనరుల నిర్వహణలో ఎన్నో నియమ నిభందనలు ఉన్నాయని ప్రతి విషయంలోనే వాటిని తప్పనిసరిగా పాటిస్తే సమస్యలు ఉత్పన్నంకావని అన్నారు.కార్యక్రమంలో సీజీఎంలు ఎన్.ప్రసాద్, పి.రామమోహన్, జీఎం (హెచ్.ఆర్.డి.) యు.చంద్రశేఖరం,హెచ్.ఆర్ విభాగం ట్రైనింగ్ పీవో ఏ.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.





శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ పాల్గొన్న ఇతరులు

ఈ పోటోను ఇ-మెయిల్లో పంపుచున్నాం.

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:26-03-11